# 'నాకొండ!'

శ్రీమతి మల్యాల వేంకటరత్నమ్మ గారు

ఆరాత్రి సుదర్శనం పండువెన్నెలలో రాజిని పక్కలోబెట్టుకొని పవ్వళిం చింది. మలయానిలుడు తనఇంద్రజాలవీచికలదండుపంపి, ఒక్కత్రుటిలో మేనులుమఱపించాడు.

రాత్రి మూడుగంటలయింది. రాజికి మెలకువకల్గింది. తనకోమలహస్త ములచే పక్కలోని తల్లినితడిమింది. లేచికూర్చుంది. నలుగడలపరికించింది. ఆకాశంకేసితలయెత్తిచూచింది. బంగారుబంతివలెనున్న చందమామను 'ఆ... గో! పాప, అబ్బాయ్'అని వ్రేలితోచూపింది. 'దా! దా!' అనిపిలిచి ముఖం కొండంతచేసుకొని పక్కుననవ్వినది.

పిదప తల్లి కడుపెక్కి ఒక్కనిముసంపండుకొంది. మరల అప్పుడేలేచి అక్కడనేకూర్చుంది. తనముఖం తల్లిముఖంతోజేర్చి 'అ...మ్మ, అ..మ్మ' అని వదనమంతా చొంగలుకార్చింది.

తిరిగిలేచికూర్చుని 'అమ్మ! అమ్మ!' అని తనమృదులకరములచే గర్భ ముపై బాదినది. వ్రేళ్లు తల్లినాసికారంధ్రముల జొనిపి కిలకిలమని మందహాసం చేసింది.

సుదర్శనం గాఢనిద్రాపరవశయైయున్నది. కాని ముక్కునవ్రేళ్లుబెట్టిన పుడు చికాకుపడి రాజి వ్రేళ్లుత్రోసివేసినది. రాజికి తనవిలాసచేష్టలకు భంగము కలిగినపుడు తల్లిపై కోపంవచ్చింది. సుదర్శనంముంగురులుపీకడం మొదలు పెట్టినది. అప్పుడు ఆమె మేల్కాంచినది. నయనములు విప్పిచూచింది.

గర్భముపై తన'ముద్దులరాజి'నిగాంచినది. సుదర్శనం తనకరద్వయ ముతో ఆమెను ముందునకులాగికొని 'నాకొండ! నన్నుమేల్కొల్పేవా!'అని కౌగిలించుకొని తనివితీర ముద్దాడింది.